# ఇక్కడ అవినీతికి బ్రేకు ల్లేవ్!

జిల్లాలోని కావలి, గూడూరులలోని మోటారు వాహనాల తనిఖీ యూనిట్ కార్యాలయాల్లో అవినీతి తాండవిస్తోంది. ఏదైన పనిబడి ఈ కార్యాలయాలకు వెళ్తే లంచం ఇవ్వనిదే ఏ పని ముందుకు సాగడం లేదు. బోగోలు, జలదంకి,

## జిల్లావార్తలు

కలిగిరి, కొండాపురం, వింజమూరు, దుత్తలూరు, ఉదయగిరి, సీతారామపురం, వరికుంటపాడు మండలాలు కావలి డివిజన్ పరిధిలోకి వస్తాయి. చిల్లకూరు, చిట్టమూరు, కోట, వాకాడు, మనుబోలు, గూడూరు డివిజన్ పరిధిలోనికి వస్తాయి. ఈ మండలాల పరిధిలో నాన్‌ట్రాన్స్‌పోర్టు వాహనాలకు సంబంధించిన ఏ విషయమైన ఈ కార్యాలయాల ద్వారానే జరగాలి. ఎక్కువగా డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేయడం, వాహనాల క్లియరెన్స్, బ్రేక్ చేయడం ఇక్కడే జరుగుతుంది. కాని ఇక్కడ పని చేసే సిబ్బంది ఒక్కొక్క పనికి ఒక్కో రేటు నిర్ణయించి వున్నారు. లైసెన్సుకు 500 రూపాయలు, బ్రేక్ చేయడానికి వెయ్యి రూపాయలు తీసుకొంటున్నారు. లైసెన్సులు ఏ మాత్రం పరీక్షలు చేయకుండానే జారీ చేస్తున్నారు. దీనివల్ల ప్రమాదాలు నిత్య కృత్యాలయ్యాయి. బ్రోకర్ల ద్వారా కాకుండా

తరువాయి 8వ పేజీలో



ఇందిరాభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నేదురుమల్లి జనార్ధన రెడ్డి, ప్రక్కన సి.వి. శేషారెడ్డి, మేకపాటి రాజశేఖర్ రెడ్డి, దేవకుమార్ రెడ్డి.

# రొయ్యలరైతు ఆత్మహత్య

ఇందుకూరుపేట మండలం కొమరిక గ్రామంలోని దళిత కాలనీకి చెందిన నక్కా వెంకటేశ్వర్లు అనే రొయ్యలరైతు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకొన్నాడు. వెంకటేశ్వర్లు మొదటిసారి తన పొలంలో స్కాంపి రొయ్యల పంట వేయడంతో రొయ్య పిల్లలు చనిపోయాయి. కొందరు రొయ్య పిల్లల విక్రయదారులు మోసానికి పాల్పడిన కారణంగా ఈ రొయ్య పిల్లలు చనిపోయాయి. దీంతో కుంగిపోయిన

## స్కాంపీ హేచరీల మోసానికి ఫలితం

వెంకటేశ్వర్లు గుండె ధైర్యం చేసుకొని తిరిగి సుమారు 50వేల రూపాయలు అప్పూ తెచ్చి రొయ్యపిల్లలు వదిలాడు. అయితే రెండవసారి కూడా హేచరీ నుండి తెచ్చిన పిల్లలు నాణ్యమైనవి కాకపోవడం చేత, అవి మరలా చనిపోవడంతో తీవ్ర మానసిక వత్తిడికి గురైన రైతు వెంకటేశ్వర్లు చివరికి అయోమయంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉరివేసుకొని మరణించాడు. రొయ్యల రైతు ఆత్మహత్య చేసుకొని మరణించడంతో ఈ ప్రాంతంలో సంచలనం సృష్టించింది.

## ఎమ్మార్వోకార్యాలయానికి ఫోన్ కట్

సంగం మండల రెవిన్యూ కార్యాలయానికి గత రెండు నెలల నుంచి ఫోన్ సౌకర్యం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. 4వేల రూపాయల వరకు బిల్లు బకాయిలు చెల్లించని కారణంగా టెలికాం అధికారులు ఫోన్ కట్ చేశారు. మండలంలో ప్రముఖ కార్యాలయానికి ఫోన్ కట్ చేయడంపై ప్రజలకు అసౌకర్యంగా వుంది. జిల్లా కలెక్టర్ స్పందించి టెలికాం బకాయిలు చెల్లించేలా చేసి ఫోన్ సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## మండలాధ్యక్షురాలిగా లీలావతి

అనంతసాగరం మండలంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన ముగ్గురు ఎంపిటిసి సభ్యులు ఎన్నికకు గైర్హాజరు కావడంతో ఆదివారం జరిగిన మండలాధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన 8మంది ఎంపిటిసి సభ్యులు హాజరు కాగా ముందుగా అనుకున్న ప్రకారం అనంతసాగరం ఎంపిటిసి స్థానం నుండి

తరువాయి 8వ పేజీలో

# తారుమారైన కోవూరు

కోవూరు నియోజకవర్గంలో 22వ తేదిన జరిగిన మండల పరిషత్ అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీకి చుక్కెదురయ్యింది. శాసనసభ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందిన ప్రసన్న కుమార్‌రెడ్డి నియోజకవర్గంలో తనకు ఎదురులేనట్లు వ్యవహరిస్తుండేవారు. కాని ఎమ్పీటిసి ఎన్నికలల్లో సంగం, కొడవలూరులు దేశంకు మెజారిటీ, విడవలూరులో తెలుగుదేశం, కాంగ్రెస్ సమానంగా ఎమ్పీటిసి స్థానాలు రాగా, కోవూరులో దేశం మెజారిటీ వచ్చింది. 22వ తేది ఎన్నికలలో సంగం మండల పీఠం దేశం అభ్యర్థి లీలావతమ్మకు ఇవ్వాలని ప్రసన్న సమక్షంలో అగ్రిమెంటు చేసుకొని సభ్యుల చేత సంతకాలు చేయించారు. అయితే గురువారం రాత్రి కొరిమెర్ల ఎంపిటిసి సభ్యుడు షేక్ ఖాదర్‌బాషాను బిజెపి నేతలు కిడ్నాప్ చేశారు. ఈ మేరకు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. ఇదే అదనుగా భావించిన తుంగా దయాకర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ విజయానికి పావులు కదిపారు. సంగం బిట్-1 నుంచి గెలిచిన కాటుబోయిన సుగుణమ్మకు ఎంపిపి పదవి ఇస్తామని తమ సభ్యులు మద్దతు ఇవ్వనున్నట్లు మంతనాలు జరిగాయి. అప్పటి వరకు పదవి కొరకు ఎదురు చూస్తున్న సుగుణమ్మ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మండల పీఠంపై ఆశీనురాలయ్యారు. కొడవలూరు, విడవలూరు మండలాలలో ఎమ్పీటిసి సభ్యులు సరిసమానంగా వచ్చి లాటరీలో గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొడవలూరులో కో ఆప్షన్ సభ్యుడిగా సిపిఎంకు

## ప్రసన్నకు ఎదురుదెబ్బ

చెందిన ఎస్‌డి. మహబూబ్‌బాషాను, విడవలూరులో కాంగ్రెస్‌కు చెందిన ఫకృద్దీన్‌లను విజయం వరించింది. కొడవలూరులో ఉపాధ్యక్ష పదవి కాంగ్రెస్ చేజిక్కించుకొంటే విడవలూరులో 12 ఎమ్పీటిసి స్థానాలకుగాను దేశంలో 6, కాంగ్రెస్ 6 వచ్చాయి. ఎన్నికల అధికారి లాటరీ వేయగా సిపిఎం అభ్యర్థి గోపాల్‌కు అదృష్టం వరించింది. ఇక్కడ కో ఆప్షన్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కొడవలూరు, విడవలూరు, సంగం జడ్పీటిసి స్థానాలు గెలిచినా సంగం, విడవలూరు మండలాధ్యక్ష పదవులను తెలుగుదేశం కోల్పోయింది.

## అంతుచిక్కని సంగం మండల పీఠం ఎన్నిక

సంగం మండల పరిషత్ ఎన్నిక వివాదాస్పదమయ్యింది. బిజెపి పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించిన కాటుబోయిన సుగుణమ్మ తమ పార్టీ విప్‌ను అతిక్రమించి ప్రతిపక్షాలకు ఓటు వేశారంటూ బిజెపి ఫిర్యాదు చేసింది. దీంతో ఎన్నికల అధికారి ఆమెను తొలగిస్తూ సెక్షన్ 153 ప్రకారం నోటీసు జారీ చేశారు. అయితే ఈ నోటీసును సుగుణమ్మ తీసుకోను నిరాకరించడంతో వీఏఓ ఆమె ఇంటి తలుపుకు అంటించారు. 22తేది ఎన్నిక అనంతరం 23తేది రాత్రి నోటీసు విడుదల చేయటం గమనార్హం. పిదప సుగుణమ్మ కాంగ్రెస్ నేతల్ని ఆశ్రయించగా జిల్లా కలెక్టర్ దగ్గరకు తీసుకెళ్లారు. దీంతో 25తేది మధ్యాహ్నం ఒంటి గంటకు మండలాధ్యక్ష పదవిని ఎందుకు రద్దు చేయకూడదని మళ్లీ షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ నోటీసును సైతం తీసుకోను ఆమె నిరాకరించారు. పంచాయతీరాజ్ ఎన్నికల చట్టం ప్రకారం తొలుత షోకాజ్

తరువాయి 8వ పేజీలో


కృతజ్ఞతలు


నెల్లూరు జిల్లాకే కాక రాష్ట్రానికే గర్వకారణంగా రూపుదిద్దుకున్న

మా


సి.పి.ఆర్. కళ్యాణ మండపము

సెంట్రల్లీ ఎయిర్‌కండీషన్డ్

సి.పి.ఆర్. గార్డన్స్, మాగుంట లేఅవుట్, నెల్లూరు



ప్రారంభోత్సవానికి విచ్చేసి జయప్రదం చేసిన మిత్రులు, శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు.



మీ

చెరుకుపల్లి పిచ్చిరెడ్డి

